**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 02 ఆగస్టు, 2022.**

# బ్రాండిక్స్ కంపెనీ ప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలి
# బ్రాండిక్స్ ఇండియా యజమానిని అరెస్టు చేయాలి
## - సిపిఎం డిమాండ్

అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని బ్రాండిక్స్ కంపెనీలో ఈరోజు (2-8-22) సాయంత్రం విషవాయువు లీకేజీ ప్రమాదంలో సుమారు 50 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఈ రెండు నెలల కాలంలో ఇది రెండో ఘటన. యాజమాన్య నిర్లక్ష్యం, ప్రభుత్వ అలసత్వం వెరసి ఈ ప్రమాదాలకు కారణం. క్షమించని ఈ అలసత్వానికి కారణమైన బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామిని అరెస్ట్ చేయాలని, ప్రమాదానికి గురైన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ డిమాండ్ చేస్తున్నది.

అనకాపల్లి జిల్లా పరిధిలో ఉన్న ఎస్ఇజెడ్ పరిశ్రమల్లో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం వాటిని నివారించడంలో విఫలమౌతుంది. ఈ పరిశ్రమలో ఈ రెండు నెలల కాలంలో ఇది రెండో ప్రమాదం గతంలో జరిగిన ప్రమాదంపై నివేదిక బహిర్గతం చేసి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ ఘటన జరిగేది కాదు. ప్రమాదాలు జరిగినప్పుడు మంత్రులు, అధికారులు హడావడి చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వాటిని అరికట్టడంలేదు. కంపెనీ యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సుమారు 2వేల మంది మహిళలు పనిచేసే ఈ పరిశ్రమలో కనీసమైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్రాండిక్స్ యాజమాన్యం కార్మికులకు భద్రతా ప్రమాణాలు, సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. కనీసవేతనాలు అమలుచేయకుండా అతితక్కువ వేతనాలతో కార్మికుల రక్తమాంసాలు పీల్చేస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా లేదా అనేది నిరంతరం నిఘా వుంచాలని, ప్రమాణాలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి